సంపుటి :02 సంచిక :197 పేజీలు :05 వెల ₹5

అక్షర దర్బార్


www.aksharadarbar.com Voice of the people

సోమవారం 29 , సెప్టెంబర్ 2025

# తెరపైకి ఆశావహులు

- ఎన్నికల షెడ్యూల్ విడుదలతో ఊరూరా 'స్థానిక' సందడి
- పోటీకి ఉత్సాహంగా ముందుకొస్తున్న ఔత్సాహికులు
- ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థిత్వం కోసం పోటాపోటీ
- ముఖ్య నేతలను కలిసి తమకు అవకాశం కల్పించాలని వినతి
- ఎంపీపీ, జడ్పీ చైర్మన్ పదవుల కోసమూ ఆశావహుల యత్నం
- ప్రధాన రాజకీయ పార్టీల్లో చర్చనీయమైన అభ్యర్థిత్వాలు

03



# సద్దుల బతుకమ్మా.. వెళ్లిరావమ్మా

- పుడమిపై పూల సింగిడి విరిసినట్లు పూల పండుగ
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో అంబరాన్నంటిన సంబురాలు
- గంగమ్మ ఒడిలోకి చేరిన గౌరమ్మ
- బతుకమ్మ చుట్టూ ఆడిపాడిన ఆడబిడ్డలు

05



సద్దుల బతుకమ్మ వేడుకలు ఉమ్మ డి వరంగల్ జిల్లాలో అంబరాన్నంటాయి. వీధులన్నీ పూల సింగిడులయ్యాయి. నేలపై రంగురంగుల హరివిల్లులు విరిసాయా అన్న విధంగా బతుకమ్మ లు కొలువుదీరాయి. పట్టుబట్టలు ధరించి బొడ్డెమ్మ లు బతుకమ్మ ను ఎత్తుకుని గంగమ్మ చెంతకు పయనమయ్యారు. శివపూజ వేళాయె చందమామా.. శివుడు రాకపాయె చందమామా, మూడేసి పూలేసి చందమామా... మూడు జాములాయె చందమామా, చిత్తు చిత్తు చిత్తుల బొమ్మ .. శివునీ ముద్దుల గుమ్మా , సద్దుల బతుకమ్మా .. వెళ్లి రావమ్మా .. అంటూ ఆడబిడ్డలు బతుకమ్మ కు వీడ్కోలు పలికారు. హనుమకొండలోని పద్మాక్షి గుట్ట వద్ద బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. వేలాదిగా మహిళలు తరలివచ్చి బతుకమ్మ ఆడారు.

—అక్షరదర్బార్, హనుమకొండ

- మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు..
- పోలింగ్ జరిగిన రోజే ఓట్ల లెక్కింపు
- తక్షణం అమలులోకి ఎలక్షన్ కోడ్



# స్థానిక సంగ్రామం

## ప్రాదేశిక, పంచాయతీ ఎన్నికలకు మోగిన నగారా

- ఉత్కంఠకు తెర..
- ఆశావాహుల్లో సరికొత్త ఉత్సాహం
- ఐదు దశల్లో ఎన్నికలు..
- రెండు దశల్లో ప్రాదేశిక ఎన్నికలు

ఆశావహులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. స్థానిక ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెరదించింది. ఎన్నికల నగరా మోగిస్తూ షెడ్యూల్ విడుదల చేసింది. ముందుగా ప్రాదేశిక (జడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసింది. హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయంలో సోమవారం కమిషనర్ (ఎస్ఈసీ) రాణికుముదిని వివరాలు వెల్లడించారు. ఐదు దశల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ, మిగతా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించారు. పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు ఉంటుందని తేల్చిచెప్పారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని, 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని వివరించారు. 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని ఎస్ఈసీ స్పష్టం చేశారు.

– అక్షరదర్బార్, హైదరాబాద్

02



## ఎన్నికలు ఏవైనా మేం సిద్ధం

ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకే కాంగ్రెస్ బాకీ కార్డులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02

## ముగ్గురు పిల్లలున్నవారు పోటీకి అనర్హులు



- ఆ అంశం ప్రస్తావనే లేకుండా ఎస్ఈసీ
- పాత నిబంధన యథాతథంగా అమలు

04

## ఎస్టీల్లేని గ్రామంలో సర్పంచ్ స్థానం ఎస్టీకి రిజర్వ్

వంజరపల్లిలో వింతైన రిజర్వేషన్

అధికారుల తప్పిదమే అంటున్న గ్రామస్తులు

02

# ఎస్టీల్లేని గ్రామంలో సర్పంచ్ స్థానం ఎస్టీకి రిజర్వ్

- వంజరపల్లిలో వింతైన రిజర్వేషన్
- అధికారుల తప్పిదమే అంటున్న గ్రామస్తులు

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ జిల్లా సంగెం మండలంలోని వంజరపల్లిలో ఎస్టీలు లేకపోయినా స్థానిక సంస్థల రిజర్వేషన్లలో సర్పంచ్ స్థానం ఎస్టీలకు కేటాయించడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. 2011 జనాభా లెక్కల ఆధారంగా.. అధికారులు ఈ సర్పంచ్ స్థానాన్ని ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ చేశారు. కానీ, 2018లో తండాలు, శివారు గ్రామాలను నాటి ప్రభుత్వం పంచాయతీలుగా మార్చింది. దీనిలో భాగంగా ఎస్టీలు నివసిస్తున్న వంజరపల్లి పంచాయతీ పరిధిలోని రేఖియానాయక్ తండా పోచమ్మతండా పంచాయతీలో విలీనమైంది. వంజరపల్లిలో ప్రస్తుత 520 జనాభా ఉండగా, వీరిలో ఓటర్లు 374 మంది. వీరిలో ఎస్టీలు ఒక్కరైనా లేరు. ఇప్పటికే గతంలో ఎస్టీలకు కేటాయించిన రెండు వార్డులు అభ్యర్థులు లేక ఖాళీగా ఉండగా, ఇప్పుడు సర్పంచ్ స్థానం కూడా ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ కావడంతో ఈ పదవి ఖాళీగా ఉంటుందా లేక రిజర్వేషన్‌ను మారుస్తారా అనే చర్చ స్థానికంగా మొదలైంది. అధికారులు క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులను గమనించకుండా, కేవలం జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ కేటాయించడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపిస్తున్నారు.

# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి సీతక్క

**అందించేలా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తా..**


అక్షర దర్బార్, హైదరాబాద్ : అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డులు అందజేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. సోమవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో పలువురికి జర్నలిస్టుల సంక్షేమ నిధి చెక్కులు అందజేసి మాట్లాడారు. జర్నలిస్టులకు ప్రజాప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు తెలంగాణ మీడియా అకాడమీ ఆర్థిక చేయూత అందించడం అభినందనీయమని కొనియాడారు. దీని వల్ల ఆయా కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. జర్నలిస్టులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాలు వారికి ఎంతో ఉపయోగ పడతాయని చెప్పారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మాట్లాడుతూ.. జర్నలిస్టుల సౌకర్యార్థం కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



# స్థానిక సంగ్రామం

**ప్రాదేశిక, పంచాయతీ ఎన్నికలకు మోగిన నగారా**

- ఉత్కంఠకు తెర.. ఆశావాహుల్లో సరికొత్త ఉత్సాహం
- ఐదు దశల్లో ఎన్నికలు.. రెండు దశల్లో ప్రాదేశిక ఎన్నికలు
- మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు.. పోలింగ్ జరిగిన రోజే ఓట్ల లెక్కింపు
- తక్షణం అమలులోకి ఎలక్షన్ కోడ్



అక్షరదర్బార్, హైదరాబాద్: ఆశావహులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. స్థానిక ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెరదించింది. ఎన్నికల నగరా మోగిస్తూ షెడ్యూల్ విడుదల చేసింది. ముందుగా ప్రాదేశిక (జడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసింది. హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయంలో సోమవారం కమిషనర్ (ఎస్ఈసీ) రాణికుముదిని వివరాలు వెల్లడించారు. ఐదు దశల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ, మిగతా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించారు. పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు ఉంటుందని తేల్చిచెప్పారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని, 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని వివరించారు. 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని ఎస్ఈసీ స్పష్టం చేశారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

### తొలివిడత

- నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
- స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
- పరిశీలన: అక్టోబర్ 12
- నామినేషన్ల విత్ డ్రా - అక్టోబర్ 15
- ఎన్నికల తేదీ- అక్టోబర్ 23
- ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

### రెండో విడత

- నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
- స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
- పరిశీలన: అక్టోబర్ 16
- నామినేషన్ల విత్ డ్రా- అక్టోబర్ 19
- ఎన్నికల తేదీ- అక్టోబర్ 27
- ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

### తొలి విడత

- నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
- స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
- పరిశీలన: అక్టోబర్ 20
- నామినేషన్ల విత్ డ్రా : అక్టోబర్ 23
- ఎన్నికల తేదీ, ఫలితాలు : అక్టోబర్ 31

### రెండో విడత

- నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 21
- చివరి తేదీ: అక్టోబర్ 23
- పరిశీలన: అక్టోబర్ 24
- నామినేషన్ల విత్ డ్రా - అక్టోబర్ 27
- ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 4

### మూడో విడత

- నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25
- చివరి తేదీ: అక్టోబర్ 27
- పరిశీలన: అక్టోబర్ 28
- నామినేషన్ల విత్ డ్రా- అక్టోబర్ 31
- ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8



# ఎన్నికలు ఏవైనా వేం సిద్ధం

- ప్రజలు మళ్లీ సీఎంగా కేసీఆర్‌ను చూడాలనుకుంటున్నరు..
- ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకే కాంగ్రెస్ బాకీ కార్డులు
- ఇంటింటికీ వెళ్లి పంచుతాం.. నెరవేర్చేవరకూ ఉద్యమిస్తాం
- బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అక్షరదర్బార్, హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఎన్నిక ఏదైనా తాము ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. గల్లీ నుంచి దిల్లీ వరకు ఏ ఎన్నికైనా తమకు అనుకూలమే అని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు మర్చిపోయారని ప్రభుత్వం అనుకుంటున్నదని, ఆ కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను గుర్తుచేసేందుకు.. బీఆర్ ఎస్ ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డులను అందజేస్తుందని వివరించారు. ప్రభుత్వం బాకీలను తీర్చేవరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి హైదరాబాద్ నగరాన్ని ఉద్ధరించే పరిస్థితి లేదు కానీ, కొత్త నగరాన్ని కడతామని బీరాలు పలుకుతున్నారని మండిపడ్డారు. మున్సిపల్ శాఖ విషయంలో సీఎం రేవంత్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుకే కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# అమలులోకి 'స్థానిక' కోడ్

- కార్యాలయాల్లో ప్రజాప్రతినిధుల ఫొటోలు తీసేయాలి
- శాయంపేట తహసీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్

అక్షర దర్బార్ శాయంపేట : స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా, మండల, గ్రామ పంచాయతీ స్థాయి అధికారులందరూ తమ కార్యాలయాలు, ఆవరణల నుండి ప్రజాప్రతినిధుల ఫొటోలు, రాజకీయ నాయకుల పోస్టర్లను తొలగించాలని శాయంపేట తహసీల్దార్ ఆర్.ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే తీవ్రంగా పరిగణించబడుతుందని తెలిపారు.

# బతుకమ్మ సంబరాల్లో మేయర్ సుధారాణి

అక్షరదర్బార్, వరంగల్: సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం వరంగల్ చిన్న వడ్డేపల్లి బండ్ పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ కావేటి కవితతో కలిసి బతుకమ్మ సంబరాల్లో నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని మహిళలతో ఆడి పాడుతూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం మేయర్ చిన్నవడ్డేపల్లి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు నగర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ఇంచేలా పూలను పూజించి దేవతలుగా చూసుకొనే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలోనే ఉందన్నారు. గౌరీ మాత ఆశీస్సులు ఎల్లవేళలు ఉండాలని, ఈ పండుగను ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని నగర ప్రజలకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు మేయర్ క్యాంప్ కార్యాలయంలో గునుగు, తంగేడు, తీరొక్కా పువ్వులతో భక్తిశ్రద్ధలతో భారీ బతుకమ్మను పేర్చి కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కావేటి కవిత, సురేష్ జోషి, మహిళలు, బల్దియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# తెరపైకి ఆశావాహులు

- ఎన్నికల షెడ్యూల్ విడుదలతో ఊరూరా 'స్థానిక' సందడి
- పోటీకి ఉత్సాహంగా ముందుకొస్తున్న ఔత్సాహికులు
- ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థిత్వం కోసం పోటాపోటీ
- ముఖ్య నేతలను కలిసి తమకు అవకాశం కల్పించాలని వినతి
- ఎంపీపీ, జడ్పీ చైర్మన్ పదవుల కోసమూ ఆశావహుల యత్నం
- ప్రధాన రాజకీయ పార్టీల్లో చర్చనీయమైన అభ్యర్థిత్వాలు



**అక్షరదర్బార్, వరంగల్:**

ఎంతో కాలం నుంచి ఎదురుచూసిన స్థానిక సంస్థల ఎన్నికలు రానే వచ్చాయి. రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఆయా గ్రామ పంచాయతీలోని వార్డు మెంబర్, సర్పంచితోపాటు ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్ పదవి వరకు అధికారులు శనివారం రిజర్వేషన్లను ఖరారు చేశారు. తాజాగా సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసింది. నోటిఫికేషన్ జారీ నుంచి నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, ఎన్నికల ఫలితాల తేదీలను ప్రకటించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఉబలాటపడుతున్న ఆశావహులు బయటకు వస్తున్నారు. ముఖ్యంగా రిజర్వేషన్లు తేలిపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి కొత్త పేర్లు సైతం తెరపైకి వస్తున్నాయి. దీంతో ఇన్నాళ్లు తాను పోటీకి సిద్ధమని చెప్పిన ఆశావాహులతో పాటు కొత్త వ్యక్తులు కూడా తనకు అవకాశం ఇప్పించాలని ఆయా ప్రధాన రాజకీయ పార్టీలోని ముఖ్య నేతల వద్దకు పరుగు పెడుతున్నారు. ముందుగా పరిషత్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానం నుంచి పోటీ చేయాలని, ఎంపీపీ, జడ్పీ చైర్మన్ పదవిని ఆశిస్తున్న వారు నేరుగా తమ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జిని కలుస్తున్నారు. పార్టీ నుంచి ఎలాగైనా తనకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఫలితంగా ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు, పార్టీ నియోజకవర్గ ఇంఛార్జిల ఇళ్లు సందడిగా మారాయి. ఇక జడ్పీ చైర్మన్ పదవిని, ఎంపీపీ పదవులను ఆశిస్తున్న నేతలు తమ పార్టీలోని పెద్దలను కలిసి ముందుగానే కర్చీఫ్ వేసుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తుంది.

## - జెడ్పీ పీఠంపై నజర్

ఆయా ప్రధాన రాజకీయ పార్టీలోని ముఖ్య నేతలు కొందరు తమ జిల్లాకు చెందిన జెడ్పీ పీఠంపై దృష్టి సారించారు. ప్రధానంగా అధికార పార్టీలో నామినేటెడ్, ఇతర పదవులను ఆశిస్తున్న నేతలు తమకు జడ్పీ చైర్మన్ గా అవకాశం కల్పించాలని పార్టీ ముఖ్య నేతలను కోరుతున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ నేత దొమ్మటి సాంబయ్య తన కూతురు మౌనికను హనుమకొండ జడ్పీ చైర్ పర్సన్ పదవి కోసం స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దింపాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. హనుమకొండ జడ్పీ చైర్ పర్సన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. అయితే హనుమకొండ జిల్లాలోని 12 జెడ్పీటీసీ స్థానాల్లో హసన్ పర్తి ఎస్సీ మహిళకు, ఐనవోలు, ఎల్కతుర్తి జడ్పీటీసీ స్థానాలు ఎస్సీ జనరల్ కు రిజర్వ్ కాగా పరకాల, నడికూడ జెడ్పీటీసీ స్థానాలు జనరల్ అయ్యాయి. అయితే ఎస్సీ మహిళ ఈ ఐదు జెడ్పీటీసీ స్థానాల నుంచి పోటీ చేసే అవకాశం ఉంది. దీంతో కలిసి వస్తే తన కూతురు మౌనికను సొంత మండలమైన పరకాల జెడ్పీటీసీ స్థానం నుంచి బరిలోకి దింపాలనే ఆలోచనలో దొమ్మటి సాంబయ్య ఉన్నట్లు సమాచారం. మౌనికతో పాటు హనుమకొండ జెడ్పీ చైర్ పర్సన్ పదవికి కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు మహిళా నేతల పేర్లు వినబడుతున్నాయి. అయితే దొమ్మటి సాంబయ్య ప్రతిపాదనకు పార్టీ నాయకత్వం ఆమోదం తెలిపితే మౌనిక పరకాల జెడ్పీటీసీ స్థానం నుంచి ఎన్నికల బరిలో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే భూపాలపల్లి, వరంగల్, ములుగు, మహబూబాబాద్, జనగామ జెడ్పీ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు నేతల పేర్లు తెరపైకి వచ్చాయి. తనకు అవకాశం కల్పించాలని ఎవరికివారు ఎమ్మెల్యేలను, పార్టీ ముఖ్య నేతలను కలుస్తున్నారు. ఇక ఎంపీపీ పదవిని ఆశిస్తున్న ఆయా ప్రధాన రాజకీయ పార్టీలోని నేతలు ముందుగా ఎంపీటీసీగా గెలవాల్సి ఉన్నందున అనుకూలమైన స్థానం ఎంపిక చేసుకునే పనిలో ఉన్నారు.




# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి చేరికలు

అక్షర దర్బార్, దుగ్గొండి: దుగ్గొండి మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆ పార్టీని వీడి సోమవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది వారికి గులాబీ పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరిన వారిలో సుద్దపెల్లి సాయి కిరణ్ రెడ్డి, కంది సునీల్ రెడ్డి, కంది మహేందర్ రెడ్డి, ఆవాల మహేంద్ర రెడ్డి, ముస్కే రాజేష్, నిమ్మల సుమన్, కక్కర్లే శశిధర్ గౌడ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ కాంగ్రెస్ గ్రామాన్ని అభివృద్ధి చేయడం లేదని అన్నారు.గతంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తున్నదని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు పల్లాటి కేశవరెడ్డి, ఆరెల్లి వీరేశం గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ సుద్దపెల్లి జయపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొమ్ముక బాబు, బొమ్మినేని సుధాకర్ రెడ్డి, నూనె రాములు, గైని రాములు గౌడ్, పల్లాటి చిన్న సంజీవరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్లు కక్కర్ల సదానందం గౌడ్, కామెడీ మల్లారెడ్డి, ఆవాల రవీందర్ రెడ్డి, గోపగాని శ్రీనివాస్ గౌడ్,ఈర్ల రాజు, కక్కర్ల కుమారస్వామి గౌడ్ నాయకులు పాల్గొన్నారు.



# భారీ 'బతుకమ్మ'కు 2 గిన్నిస్ వరల్డ్ రికార్డులు

అక్షరదర్బార్, హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. మంత్రి సీతక్క బతుకమ్మపాట పాడి అలరించారు




## ప్రశాంత వాతావరణంలో దసరా వేడుకలు జరుపుకోవాలి

**నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి**

అక్షర దర్బార్, నల్లబెల్లి : సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలు ప్రశాంత వాతావరణంతో పాటు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని నర్సంపేట ఏసీపీ పి.రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ పార్టీల నాయకులతో ఆయన మాట్లాడారు. వేడుకల్లో కావాలని అలజడి సృష్టిస్తే ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీసుల సూచన మేరకు దసరా ఉత్సవాల్లో సహకరించి ఉత్సవాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన మండల ప్రజలను కోరారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సాయి రమణ, స్థానిక ఎస్సై వి.గోవర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కందగట్ల గణేష్ కు స్టేట్ బెస్ట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు

అక్షర దర్బార్ శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కందగట్ల గణేష్ కు జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ, హైదరాబాద్ ప్రకటించిన రాష్ట్ర ఉత్తమ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డును సోమవారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో మై గేట్ సీఈవో అనీష్ ఆంటోనీ అందజేశారు. గణేష్ జనగాం జిల్లా రఘునాథపల్లి మండలం వెల్ది ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ అవార్డుని తన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, సహాధ్యాపకులకు, విద్యార్థులకు అంకితమిస్తున్నట్లు తెలిపారు.

## సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు



అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని కనక దుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మణిదీప్ శర్మ ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించగా, కట్కూరి దివ్య–రాజ్ కుమార్ సహకారంతో అన్న ప్రసాద వితరణ జరిపించారు. కార్యక్రమంలో పరకాల ప్రముఖ వైద్యులు పోతాని రాజేశ్వర ప్రసాద్, కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ గందె వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, కాచం గురు ప్రసాద్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పిల్లలున్నవారు పోటీకి అనర్హులు

- ఆ అంశం ప్రస్తావనే లేకుండా ఎస్ఈసీ
- పాత నిబంధన యథాతథంగా అమలు

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలైన నేపథ్యంలో ముగ్గురు పిల్లలు ఉన్నవారు పోటీకి అర్హులా? కాదా? అన్న చర్చ తెరమీదకు వచ్చింది. అయితే.. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) గానీ, రాష్ట్రప్రభుత్వం గానీ, దీనిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యేకమైన ప్రకటన చేయలేదు. దీంతో పాత నిబంధనలే అమలులో ఉంటాయని తేలిపోయింది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం, 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థలైన సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు. గతంలో ఈ నిబంధనను సవరించి, ఎక్కువ మంది సంతానం ఉన్నవారికి కూడా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీల నుంచి విజ్ఞప్తులు వచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సవరణ చేయలేదు. దీంతో, తాజాగా జరుగనున్న ఎన్నికలూ పాత నిబంధనల ప్రకారమే జరుతాయనేది తేలిపోయినట్లే






# స్పీకర్ ముందుకు నలుగురు ఎమ్మెల్యేలు

- ఫిరాయింపు ఎమ్మెల్యేలను విచారించిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



అక్షరదర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ ఎన్నికల గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై సోమవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ కింద జరుగుతున్న విచారణకు తన అడ్వకేట్లతో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హాజరయ్యారు. మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు పఠాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తమ న్యాయవాదులతో కలిసి ప్రత్యక్ష విచారణకు హాజరయ్యారు. వీరి మీద ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల సంజయ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చింత ప్రభాకర్ సైతం ట్రిబ్యునల్ ముందుకు వచ్చారు. శాసనసభ భవనాల ప్రాంగణంలో ప్రత్యక్ష విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో కొన్ని ఆంక్షలు అమలులోకి వచ్చాయని అసెంబ్లీ కార్యదర్శి తెలిపారు. అక్టోబర్ 6 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు. ట్రిబ్యునల్ ముందు హాజరయ్యే పిటిషనర్లు, ప్రతివాదులు, వారికి సంబంధించిన న్యాయవాదులు కోర్టుహాల్‌లోకి మొబైల్ ఫోన్‌లను తీసుకు రావద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. విచారణ కార్యకలాపాలను రికార్డ్ చేసినా, ఫొటోలు తీసినా ఫోన్లను జప్తు చేస్తామని హెచ్చరించారు.

## యాదవ మహాసభ వెంకటాపురం మండల అధ్యక్షుడిగా ప్రశాంత్ యాదవ్



అక్షర దర్బార్ (నూగూరు) వెంకటాపురం : వెంకటాపురం మండలంలోని ఉప్పేడు గొల్లగూడెం గ్రామానికి చెందిన గుండెల ప్రశాంత్ యాదవ్ ను తెలంగాణ యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మాదం సాగర్ యాదవ్ నియమక పత్రం అందజేశారు. గొల్లగూడెం గ్రామానికి చెందిన ప్రశాంత్ యాదవ్ సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నందున ఈ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా అధ్యక్షుడు మాదం సాగర్ యాదవ్ తెలిపారు. మండల అధ్యక్షులుగా నియమించినందుకు ఈ సందర్భంగా గుండెల ప్రశాంత్ యాదవ్ జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. తనవంతుగా సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రశాంత్ యాదవ్ పేర్కొన్నారు.

## అంచనాలకు తెర పడింది!

అక్షర దర్బార్ శాయంపేట : ఇటీవల వెలువడిన రిజర్వేషన్లు కొందరు ఔత్సాహిక పోటీ దారుల ఆశలను ఆవిరి చేశాయి.శాయంపేట మండలంలోని ఆయా గ్రామాలలో ఎప్పటి నుండో పోటీ చేసేందుకు ఉత్సాహంగా ఉన్న కొంతమంది నాయకులకు,ద్వితీయ శ్రేణి నాయకులకు నిరాశకు గురి చేశాయి.మండల స్థాయిలో పెద్ద నాయకులుగా కొనసాగుతున్న కొందరికి పెద్ద పదవులు వస్తాయని ఆశించారు..! రిజర్వేషన్లు అనుకూలంగా ప్రధానంగా పార్టీలలో ముందస్తుగానే పోటా పోటీ నెలకొని ఉండగా రిజర్వేషన్లతో అందరి అంచనాలకు తెర పడింది..!ఏది ఏమైనా రానున్న ఎన్నికల్లో తమ సత్తా చాటుకుంటామని నాయకులు ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

## 'వేదాంత్' లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

అక్షర దర్బార్, హనుమకొండ : హనుమకొండ రామ్ నగర్ లోని వేదాంత్ లర్నింగ్ సెంటర్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినులు తీరొక్కపువ్వులతో బతుకమ్మలని పేర్చి సంబురంగా ఆడిపాడారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరక్టర్ ఐలి కర్నాకర్ గౌడ్, బ్రాంచ్ మేనేజర్ సోమేశ్వర రావు, జోనల్ మేనేజర్ పూర్ణచందర్, రాజు, సిబ్బంది రాధాకృష్ణ, రాజేష్ కోటి, చందు, మాస్టర్ టీచర్స్, హేమంత్ స్వస్తిక్, నీరజ్ పాల్గొన్నారు.



# డబ్బు, మద్యం పంచకుండా ఎన్నికల్లో పోటీ చేయాలి

- నోట్లు పంచే వారిని ఓటర్లు తిరస్కరించాలి
- బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి



అక్షర దర్బార్, నల్లబెల్లి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నోట్లు, మద్యం పంచకుండా స్వచ్ఛంగా పోటీ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పచ్చదనం, పరిశుభ్రత, విద్య, వైద్యం వంటి సమస్యలను పరిష్కరించే బాధ్యత స్థానిక ప్రభుత్వాలకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈజీఎస్, ఆర్‌టీపీ నిధులు దుర్వినియోగం కాకుండా గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయాలని, నోట్లు, డబ్బులు, మద్యం పంపే చెడు అలవాటును నివారించాలని, నిజాయితీగా ప్రజాసేవ చేసేవారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. స్థానిక నేతల కారణంగా యువత పదవుల కోసం ఆస్తిపాస్తులు అమ్ముకోవాల్సి వస్తోందని, కొంతమంది సర్పంచులు అప్పుల భారంతో ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలని భావించే వారికి బీసీ హక్కుల సాధన సమితి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చీకటి ప్రకాష్ (మండల కన్వీనర్), పరికి కోర్నేలు, వైనాల వీరాస్వామి, నాగెల్లి శ్రీనివాస్, బొడిగె సమ్మయ్య, పొన్నాల మహిపాల్, కోల లింగయ్య, భూస కుమార స్వామి పాల్గొన్నారు.









# సద్దుల బతుకమ్మా..

# వెళ్లిరావమ్మా







- ఉమ్మడి వరంగల్ జిల్లాలో అంబరాన్నంటిన సంబురాలు
- గంగమ్మ ఒడిలోకి చేరిన గౌరమ్మ

అక్షరదర్బార్, హనుమకొండ: సద్దుల బతుకమ్మ వేడుకలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో అంబరాన్నంటాయి. వీధులన్నీ పూల సింగిడులయ్యాయి. నేలపై రంగురంగుల హరివిల్లులు విరిసాయా అన్న విధంగా బతుకమ్మలు కొలువుదీరాయి. పట్టబట్టలు ధరించి బొడ్డెమ్మలు బతుకమ్మను ఎత్తుకుని గంగమ్మ చెంతకు పయనమయ్యారు. శివపూజ వేళాయె చందమామా.. శివుడు రాకపాయె చందమామా, మూడేసి పూలేసి చందమామా... మూడు జాములాయె చందమామా, చిత్తు చిత్తు చిత్తుల బొమ్మ.. శివునీ ముద్దుల గుమ్మా, సద్దుల బతుకమ్మా.. వెళ్లి రావమ్మా.. అంటూ ఆడబిడ్డలు బతుకమ్మకు వీడ్కోలు పలికారు. హనుమకొండలోని పద్మాక్షి గుట్ట వద్ద బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. వేలాదిగా మహిళలు తరలివచ్చి బతుకమ్మ ఆడారు.












# మీ గొంతుక! మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915